అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశ్వంభర, మహబూబాబాద్ : జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం "ఆన్ ఎర్త్, " థీమ్ తో ఘనంగా నిర్వహించబడనుందని దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలు యోగా సాధనలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ అన్నారు.సోమవారం జిల్లా ఐ.డి.ఓ.సి లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ పౌరులందరిని యోగా సాధనలో భాగస్వామ్యం కావాలని, దినసరి ఆచరణలో యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ ఓ.కే ప్రసాద్ కె.వి.రాజు సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సిసి అనిల్ కుమార్,డిపిఓ నీలోహన, డిపిఎం ఆయుష్, శ్రవణ్ కుమార్ యోగ ఇన్స్పెక్టర్ కమల్,నవీన్ పాల్గొన్నారు.

'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' ద్వారా సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

విశ్వంభర, మెదక్ : మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంతో గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలోని 10 మండలాల్లో గల 15 గిరిజన గ్రామ పంచాయతీలలో 17 హ్యాబిటేషన్లలో గిరిజనుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భవ, ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ మొదలగునవి లేని వారికి సమకూర్చేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ, జిల్లా పరిషత్ సంబంధిత అధికారుల సమావేశాలలో చర్చించుకొని ప్రణాళికలు ద్వారా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాలెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిడంబరంగా జరిగింది మెట్టు బాలెడ్డి జన్మదినం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మెట్టు బాలెడ్డి చేతుల మీదుగా సుమారుగా 100 మంది పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పి సురేష్ ఎమ్ సరిత జంగారెడ్డి దీపికా రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

విశ్వంభర, సిద్దిపేట : నూతన కలెక్టర్ హైమావతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత మార్క సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు దాస అంజయ్య, అర్బన్ మండల నాయకుడు సత్యనారాయణ, బూరుగుపల్లి గ్రామ నాయకుడు సడిమేల బాలయ్య, బాబు, రాజయ్య తదితరులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం పలు సమస్యలను కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

విశ్వంభర, మెదక్ : ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 85 దరఖాస్తులు రాగా ఇందులో భూ సమస్యలు 36, పింఛన్లు 02, ఇందిరమ్మ ఇండ్లు 17, ఇతర సమస్యలపై 30, వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరం

సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి

విశ్వంభర, మోతె : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. సోమ వారం మోతే మండల పరిధిలోని విబాలాపురం గ్రామంలో మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బిజెపి ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తుందని అన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంన్ని నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలుచేస్తు నరమేధం సృష్టిస్తూ మావోయిస్టులను కాల్చి చంపి వేస్తున్నారని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతుందన్నారు. పాకిస్తాన్ తో మాత్రం తో చర్చలు జరుపుతామని ప్రకటించిన మోడీ ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో ఎందుకు చర్చలకు సిద్ధం కావట్లేదని ప్రశ్నించారు. బిజెపి తప్పుడు పద్ధతులను ప్రశ్నిస్తే దేశద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రైతాంగానికి వెంటనే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న దేశవ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం కేంద్ర కమిటీ నిర్వహించింది అన్నారు. గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపివేయాలని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర పరిస్థితులు, అఖిలభారత మహాసభ నిర్ణయాలు అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం అనే అనే అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు క్లాసునుబోధించారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, సోమ గాని మల్లయ్య, దోసపాటి శ్రీను, జంపాల స్వరాజ్యం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, నాయకులు ముల్కూరి మణెమ్మ, చెరుకు శ్రీను, బిర్రాజు వెంకన్న, పాటల గోపి, ఒగ్గు సైదులు, కోడి లింగయ్య, మేకల ఉపేందర్, గుండాల బయ్యన్న, కాశ బోయిన రాములు, నిమ్మర బోయిన మాల్సూర్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాలనీ కమిటీ హాల్ పాడిగింపు

విశ్వంభర, బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్నపూర్ణ కాలనీలో నూతన కమిటీ హాల్ పొడిగింపు నిర్మాణానికై స్లాబ్ పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి,జై రాములు, అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా, సెక్రటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో స్లాబ్ పనులను ప్రారంభించారు. అన్నపూర్ణ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా తన సొంత నిధులు ఐదు లక్షల రూపాయలు కమిటీ హాలు పొడిగింపు నిర్మాణానికి విరాళాన్ని అందజేశారు. అంతేకాకుండా 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాన గళ్ళ అనిత యాదగిరి కమిటీ హాల్ సెకండ్ ఫ్లోర్ నిమిత్తం సిమెంట్ బ్యాగులను అందజేస్తానని తెలిపారు. మాజీ వార్డు సభ్యులు సాయిని అమృతం కమిటీ హాల్ నిర్మాణ నిమిత్తం తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణానికై అన్నపూర్ణ కాలనీ లోస్థల దాతలు పోగుల వెంకటరెడ్డి, నరసింహా రెడ్డి కమిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని బహూకరించాలని, హాల్ నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొదటగా 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. కమిటీ హాల్ పొడిగించిన పూర్తి నిర్మాణానికి లోగడ పది లక్షల రూపాయలు అదనంగా మున్సిపల్ నుండి నిధులు మంజూరు చేసేందుకు కమిషనర్ శైలజ ను విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించినారు. కమిటీ హాల్ నిర్మాణానికై సహకరిస్తున్న కమీషనర్ కి అన్నపూర్ణ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, 13వ డివిజన్ అధ్యక్షులు గోపురములు,బాడీ మెంబర్స్,కాలనీవాసులు మాజీ ప్రెసిడెంట్ జమాల్, సెక్రటరీ కాటమరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశ్వంభర, చాంద్రాయణ గుట్ట: నేటి యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించడంతోపాటు భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయి, క్రికెట్ క్రీడా పోటీల్లో తమ సత్తా చాటాలని, ఛత్రినాక సిఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ పేర్కొన్నారు, ఈ మేరకు, షంషీర్ గంజ్ లోని శారద మైదానంలో, కిడాన్ స్పోర్ట్స్ అకాడమీ,రెండవ వార్షికోత్సవ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలు, విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి సిఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ. ఎస్సై త్రిమూర్తులు, ముఖ్య అతిథులుగా హాజరై, కీడాన్ స్పోర్ట్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్, ఏబీ ప్రకాష్ తో కలిసి, టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన, క్రీడాకారులకు, విన్నింగ్ ట్రోఫీ, రన్నర్ ఆఫ్ ట్రోఫీ, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్ మాన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లా ట్రోఫీలను,సర్టిఫికెట్, మెడలతో వారిని ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా సిఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ,,,, యువత ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా క్రీడా పోటీల్లో పాల్గొని ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని మెరుపరచుకుంటూ ప్రత్యేకతను ప్రదర్శించాలని ఆయన కోరారు, పాతబస్తీలో, శారద మైదానంలో కిడాన్ స్పోర్ట్స్ అకాడమీ, యువతను చిన్నారులను క్రికెట్లో, మేలుకోలు నేర్పిస్తూ వారిని, గొప్ప క్రికెటర్ గా తీర్చిదిద్దే చేస్తున్న సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు,, ఈ సందర్భంగా, గ్లాడియేటర్ టీం, కెప్టెన్ తేజస్, వైస్ కెప్టెన్ వికాస్ లు, రన్నర్పుగాసి లయన్స్, కాలే వికాస్ వర్ధన్, వైస్ కెప్టెన్ కాలే వివేక్ వర్ధన్, లకు, ట్రోఫీలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై త్రిమూర్తులు, క్రికెట్ కోచ్ ఆసీస్ శ్రీ వాస్తవ్, కోచ్ కే దుర్గాప్రసాద్, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోతలు

విశ్వంభర, ఇనుగుర్తి: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం లో ఇందిరమ్మ ఇండ్లు ముగ్గుపోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరిప్రసాద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఇంటి నిర్మాణ భూమి పూజ,ముగ్గు పోత కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. లబ్ధిదారులకు తగిన సూచనలిస్తున్నారు. సోమవారం ఇనుగుర్తి లబ్ధిదారుల ముగ్గు పోత కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఎంపీడీవో హరిప్రసాద్ మాట్లాడుతూ..మండలానికి 258 ఇండ్లు టార్గెట్ కాగా 232 సాంక్షన్ అయినట్లు తెలిపారు. మరో 26 ఇండ్లు సాంక్షన్ కావలసి ఉందన్నారు.అనుమతి పొందిన వాటిలో 90 ఇండ్లకు ముగ్గు పోసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్,ఎ ఎం సి డైరెక్టర్ కొట్టం రాము లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

నల్ల చట్టాలను రద్దు చేయాలి

కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు

విశ్వంభర, మహబూబాబాద్ : మహబూబాద్ జిల్లా కేంద్రంలో నాడు నల్ల చట్టాలు రద్దు చేయాలని చేసిన పోరాటంలో భాగంగా పెట్టిన అక్రమ కేసులులో నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరైనారు. హాజరైన వారిలో వామపక్ష నేతలు సాదుల శ్రీనివాస్ , మండల వెంకన్న , మదర్ , గుజ్జు దేవేందర్ , హలవత్ లింగన్న , ఆకుల రాజు , గుణగంటి రాజన్న , సమ్మెట రాజమౌళి , సామ పాపయ్య , కుంట ఉపేందర్ గౌని వెంకన్న కోర్టుకు హాజరైనారు . ఈ సందర్భంగా వామపక్ష నేతలు సాధుల శ్రీనివాస్ , మండల వెంకన్నలు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న ప్రధాని మోడీ రాజీనామా చేయాలి అన్నారు నల్ల చట్టాలు రద్దు చేయకపోతే ఆందోళన తప్పదు అన్నారు .అక్రమ కేసులను ఎత్తివేయకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు కార్పొరేట్ సంస్థలకే ఊడిగం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలన్నారు దొడ్డిదారిన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ కార్మికు చట్టాలను హరిస్తున్నాడు అన్నారు చంద్రబాబు నితీష్ కుమార్ లేకపోతే ఈ ప్రభుత్వానికి మద్దతు లేదన్నారు వారు వెంటనే ఉపసంహరించుకొని తక్షణమే బిజెపిని బర్తరఫ్ చేయాలన్నారు.

గత రెండు సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా రోడ్డు దుస్థితి

విశ్వంభర, బోడుప్పల్: 13వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ స్ట్రీట్ నెంబర్ 3లో గత రెండు సంవత్సరాలుగా కంకర వేసి వదిలేసిన రోడ్డుపై మాత్రం సిమెంట్ రోడ్డు వేయడం లేదు అంటూ అన్నపూర్ణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం ఏఈ, డిఈ ల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన ఎలాంటి స్పందన లేదని,కాలనీలో నివసించే ఇంటి యజమానులు కంకర వేసి ఉండడం వలన నడవడానికి ,వాహనాలకి ఇబ్బందికరంగా మారిందని కనీసం చెత్తను కూడా శుభ్రం చేయడానికి వీలుగా లేదని రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ రోడ్డుపై శ్రద్ధ వహించి సిసి రోడ్డును వేయాలని విజ్ఞప్తి చేశారు. టెండర్ పూర్తయి కాంట్రాక్టర్ చేతిలో ఉన్నప్పటికీ ఈ రోడ్డు వేయకపోవడానికి గల కారణాలేంటో అర్థం కావడం లేదని, గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేడని, సత్వరగా రోడ్డును పూర్తి చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా, సెక్రటరీ రామకృష్ణ, ఫ్లాట్ ఓనర్స్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం

విశ్వంభర, సూర్యాపేట: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల బి.ఆర్.యస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ జన్మదినం సందర్భంగా, తన తండ్రి గారైన కీ.శే.ఆవుల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా రామన్నపేట మండలంలోని నీర్మెముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 6వ,7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, వారికి అవసరమగు ఇతర సామాగ్రిని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొంది గ్రామానికి గొప్ప పేరును తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సుర్వి గణేష్, నోముల తరుణ్, రాంబాబు, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరిస్తాం

ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

విశ్వంభర, మెదక్ : చట్ట ప్రకారం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాసరావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లాలోని పలువురు బాధిత ప్రజల నుండి 18 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరిస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సలహాలు సూచనలు అందించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

విశ్వంభర, మహబూబాబాద్ : ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సహకారం అవుతుందని మాధవపురం గ్రామ శివారూ ఇస్లావత్ తండా (ఎం) పంచాయతీ కార్యదర్శి సురేష్ అన్నారు.. ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కార్యక్రమంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ప్రభుత్వం నిర్దేశించిన విధానాన్ని అనుసరిస్తూ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలన్నారు . ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టకూడదన్నారు . ఇందిరమ్మ లబ్ధిదారులు మధ్యవర్తులు, దళారులను మోసపోవద్దని పేర్కొన్నారు.. దశలవారీగా ఇంటి నిర్మాణం చేపట్టి ప్రభుత్వ సహకారాన్ని పొందాలన్నారు . అనంతరం మాదాపురం ఉమ్మడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని.. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు . ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ 100% అమలు చేసిందని పేర్కొన్నారు.. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, నేతృత్వంలో సబండవర్ణాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాదాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ వెంకన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ కృష్ణ, తేజావత్ బద్దు, ఇందిరమ్మ లబ్ధిదారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.